# జైపాల్‌రెడ్డి కృషి వల్లే మెట్రో మంజూరు

- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**హైదరాబాద్ సిటీ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి):** నగరానికి మెట్రో రైలు ప్రాజెక్టు మంజూరు చేయించేందుకు కేంద్ర మాజీ మంత్రి, దివంగత నేత జైపాల్‌రెడ్డి ఎంతో కృషి చేశారని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మంగళవారం నెక్లెస్‌రోడ్డులో స్ఫూర్తిస్థల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టుకు అప్పటి కేంద్ర మంత్రిగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌కు కృషిచేశారని గుర్తుచేశారు. మెట్రో ప్రాజెక్టులకు స్టాండర్డ్ గేజ్ అవసరమని తాను ఇచ్చిన ప్రజెంటేషన్‌కు మార్గనిర్దేశనం చేశారని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి పట్టుదల కారణంగానే నగరానికి మెట్రో ప్రాజెక్టు మంజూరైందని చెప్పారు.